

ESTHER DRAMA

ఎస్తేరుచరిత్ర నాటకము

ఇయ్యదికర్త

నైజాము రాజ్యములో వెస్లియన్
సంగారెడ్డి యిలాకా పాష్టరు

సి. దానియేలుగారిచే

రచియింపఁబడియె.

మొదటికూర్పు. 1,000.

కాకినాడ:
శ్రీ సావిత్రీ ముద్రాక్షరశాలన్ముద్రింపఁబడియె.
1926.

వెల 4 అణాలు.

ఈనాటకమునందువచ్చు పాత్రములు

1. అహాశ్వేరోషురాజు.
2 మంత్రి.
3. గుమస్తాలు.
4. భటులు.
5. రాజులు, సామంతులు, రాణులు.
6. వష్తిరాణి.
7. షండులు.
8. మెమోఖానుమంత్రి
9. రాజుకొరకు కన్యలు,
10. ఎస్తేరు.
11. చెలికత్తె.
12. మోర్ధిఖై.
13. హామాను.
14. బిగ్దాలు, తెరేషులు.
15. దినచర్యవ్రాయు గుమస్తాలు.
16. హతాకు.
17. యూదులు.
18. డాన్సింగ్ చేయువారు.

ఈనాటకమం దచ్చటచ్చట ఉదహరించియుండు హాస్యములకు, డాన్సింగ్‌లకు తగినకీర్తనలు, తమాషాలు, వేరుగా తయారుచేసియున్నాను. వాటిని సందర్భానుకూలముగ జరిగింతుము.

ప్రోద్ఘాతము

మా తాలూకాయందలి సంఘ చందాలు సమకూర్చుటకును ఉపయోగముగునట్లు ఈచరిత్ర నాటకరూపమున వ్రాయుమని ఉపదేశకులు ప్రోత్సహించినందున వ్రాయగలిగితిని.

మదరాసునందున్న మిషన్ వారి నార్మల్ ట్రయినింగు స్కూలు హైస్కూలు ప్రిన్సిపాల్ గారైన రాజశ్రీ టి. సాలమన్ రాజు గారు చేసిన ఎస్తేరుచరిత్రయను కాలక్షేపమునుండి సందర్భముల కనుకూలమైన దరువులు, పద్యములు నిందులో నిమిడ్చి వారి చేతనే ఈగ్రంథమును సవరణచేయించితిని. ఇందులోనున్న పాటల యొక్క రాగములన్నియు ఎల్లరకు తెలిసినవేగాన, అందరు ధారాళముగా పాడగలరు.

మరియు ఈనాటకమందుగల ఆయాభాగములకు సరిపోవునట్టి నీతిబోధలును, ప్రజలనాకర్షించునట్టి హాస్యాంశములును ఇమిడియున్నందున సువార్తను సులువుగా విశదపరచుటకు వీలగునని నమ్ముచున్నాను.

ఇట్లు సుజనవిధేయుడు,

సి. దానియేలు.

సంగా ప్రి.

ఎస్తేరుచరిత్ర నాటకము.

సీ॥ పండితాగ్రణులార ♦ భవ్యకవితఁజేయ
నింపుతెలివినాకు ♦ నుంతలేదు
మతిని సీరథనేను ♦ సతతముధ్యానించి
కృతిగఁజేసితిఁ బుణ్య ♦ కీర్తులార
హిందూస్మృతుఁయందు ♦ సందేలుగనిష్టి
సందాన యీకృతి ♦ పొందియుంచు
ఆటపాటలచేత ♦ సుటిదేవునివార్త
చాటుకోరికపుట్ట ♦ నాటకముగఁ
గీ॥ జేసితినిగాన నెన్నియో ♦ దోసములెడ
నెడ బుధోత్తములకుఁ గనఁ ♦ బడఁగవచ్చు
తప్పులు క్షమింప మిమ్ముఁ బ్రా ♦ ర్థనము సేతు
ఆర్యసత్తములార ! మ ♦ హాత్ములార !

1. శ్రీ, సర్వేశా - సుధార - ధీర - కుదరసాధనా - సుఖ
వాదన - సత్కల్పవేదనా ॥ శ్రీ ॥
2. శ్రీ, మరియా - సుతుడ - హిత - మతులదాయక - అఖి
లాండరక్షకా - బ్రహ్మాండనాయకా ॥ శ్రీ ॥
3. దాస - పోషా - విశేష - భక్త - వరులపూజితా -
సుక్షేమవందితా - సుందరశాశ్వతా ॥ శ్రీ ॥

కథారంభము.

నాంది.

క॥ గర నగ హారము దాల్చిన
పరమాత్మునిశ్రీపాద పద్మంబులకున్
కరములమోడిచి మొక్కెద
పరమార్థసరణినెఱుంగ వరములనిమ్మా!

ద్వి॥ రమణీయ మద్రియారాజ్యమునందు - నూటయిరువది
యోజనకోటులయందు - అశ్వపతి సొంపొందుచునుండె - సా
మన్న యను పురియందుండునతఁడు - ఆరాజుచరితము సారాంశ
ముచెప్పఁ - జెప్పఁబూనితి ధరణీనార్యులార.

శహానరాగము—ఆదితాళము.

చాయ " వేంచేసెసొంపుమీఱఁగాను. "

అహా శ్వారోషు వెడలినపుడు - ఆరాజసభకు ॥ అహా ॥
వెడలినపుడు తనవిభవములొప్పుత - కాంచనాంబరముకడు
వడిదాల్చెర ॥ అహా ॥

1. కర్ణభూషణములు మెరయఁగాను - కరకంకణములు ఖచిత
రత్నంబులు మెరయఁగాను - మతిమంతులు తమమంత్రివర్యు
లు - స్తుతులఁజేయఁగ నతిమోదముతో ॥ అహా ॥

2. విందునొనర్పమదిలోఁదలఁచి - తననగరియందుఁజోద్యము
లను జూపఁదలఁచి - అందమైన తనయాప్తజనంబుల - బ్నాం
దములందరు సామోదింపఁగ ॥ అహా ॥

వ॥ అంతట అశ్వేరోషు సభాస్థానమందున్న సింహాసన మం దాసీనుం డై మంత్రినింబిలిచి తననగరి వైభవమునుగూర్చి వర్ణించెనంట.

ద్వి॥ వినవయ్య యోమంత్రి విశదంబుగాను - నారాజ్య పదవియు నఖిలసంపదలు - నాపురభాగ్యంబు నాసౌందర్యశ్రీ - వర్ణనజేయుదు వరమంత్రిమనము - చూడుము జలతారు సాగ పైన తెరలు - చలువరాళ్లనుజూడు స్థంభాలంజూడు - ముత్యాల ద్వారముల్ ముచ్చటంజూడు - పసుపునెరుపు తెల్పుపరుపులం జూడు - తాంబూలములనుంచు తబుకులంజూడు - బంగారు పాత్రల బలుసౌరుంజూడు - నవరత్నఖచితంపు నగలనుజూడు - నారచీరలంజూడు నగరులంజూడు - నాకోటవాద్యంబు నాపినో దంబు - నారాజ్యఘనులకు నాభృత్యులకును - చూపివిందొన రింప నోపుదుమనిన - విని మంత్రివర్యుండునసియె నీరీతి.

సీ॥ వ॥ దైవభక్తిలేనివారికి లౌకికసంపదలే యానంద కరములు. అట్టి సంపద లస్థిరములని జనులెఱుంగక యాత్మ క్షేమమును పోంగొట్టుకొనుచున్నారు.

వ॥ రాజుగారు తననగరి వైభవమును వర్ణించి విందు చేయుదమని నుడువంగ మంత్రి యిట్లనియె.

కందార్థము ॥ విందునకు మనరాజ్యపు - వందితులను పిలువనంపవచ్చునురాజా - ముందుగంబంపుముచీట్లను - అం దునువారికి వార్తహార్కులద్వారా - వ్రాయుడుచీట్లు వరు

నగనివ్వరే ॥ ఇంకను నకేలాటిసందేహము లేదు - అందరు మీ యాజ్ఞ ననుసరించెదరయ్యా - వ్రాయుడు చీట్లు - పంపెదనేగ హరాక్రుమేంద్వారా ॥

వ॥ తదనంతరంబున రాజుగారును మంత్రియుంగూడను గుమస్తాలను రప్పించి, తాకీదులువ్రాయించిరి. పిమ్మట రాజు గారు తనపటాలపు గస్తీపురతులకు నాతాకీదులిచ్చి వారితో ఇట్లనియె.

చాయ " చంపకుమీనాబోతురాజ. "

చనుఁడి నాభటులారమీరు చక్కఁగాసిపాయిలతో
నరిగనూటయిరువదేసుస్థానములకుఁబోపరె ॥ చను ॥

1. పారసీమాహీయ దేశశూరులకు నంపియుఁడి - వారలందరు
వచ్చుటయె నేకోరితినని తెల్పుఁడి ॥ చను ॥

2. కాలహరణంబేలయింకఁ గదలుఁడియీవేళనే - సెలవొసంగితిఁ జనుఁడివేగము జాలమేమియుఁజేయక ॥ చను ॥

వ॥ భటులు రాజాజ్ఞను గైకొని తాకీదులతో నలు దిక్కులకు బయలువెడలిరంట.

హాస్యము.

విందు:—వ॥ ఇంతలో రాజుగారు పంపిన తాకీదులు పొందినవారందరు ఖూషన్నయను నగరికి బయలుదేరిరంట, మొటువరెను.

శంకరాభరణరాగము—ఆదితాళము.

చాయ "రేమున్క్రిస్తునిగొల్వరన్న."

వెడలి వేంచేసిరంతఃపురము - ఘనరాజులంతా ॥ వెడ ॥
వెడలిరి కడువడి భేరీధ్వనులతోఁ - బుడమియు గడగడవడఁకఁ
గినప్పుడు ॥ వెడ ॥

1. పడివాహనములెక్కరంతా - చేడియల బారుల్ కుడియెడమ
సాగుచుండగాను = సతులు పతులు తమహితజనంబులు -
మతిమంతులు తమమంత్రివరులతో ॥ వెడ ॥

2. బృందారకింపనుల్లాసముతో - నందరునుగూడి యానంద
ముందరాజుతోను = సుందరమగు నామందిరంబులపొందిక
లనుగనబృందములంర ॥ వెడ ॥

వ॥ రాజుగారు వ్రాసిన తాకీదులప్రకారము పర్షియా మాదీయ దేశములరాజులును, సంస్థానాధిపతులును వారివారి పత్నులతో షూషన్నయను నగరికిఁ జేరఁగా అహాశ్వేరోషుపత్ని యగు వష్తిదేవి తననగరికిఁ జేరవలసిన నారీమణుల నెదురుకొనుటకుఁ దనదాసీజనంబుతో వెడలెనఁట.

వష్తి—ప్రణుతింతుదైవనందన పరంధామా
ప్రజలకు నీవార్తప్రచురపరువ
ప్రియకరమగు శుద్ధాత్మనొసఁగి
గావవె నన్ను నీకరుణతోడ ॥

ద్వి॥ అయ్యెడ నారాణి యతిముదంబునను - బంగారు
మేడకు భామ యేతెంచి - కురులు చున్న గదువ్వుకొని విరులఁదాల్చి -
జలతారుచీరెయు జాజిపూరెపికె - విలువ పెట్టఁగరాని వేర్లిం
గరములు - కనకరత్నఖచితకర్ణపుష్పములు - మనసారధరియించి
మనమొప్పఁగ్లఁ - దన మేడకరుదెంచు ఘనులపత్నులను -
ఎదురుకొనుటకుఁదలఁచి యోలముతోఁదాను - బయలుదేరెను
మిత్రిభామలఁగూడి.

దాయ " కమలముఖనీకళలుగని సే. "

కాంతలారా నారీమణులఁ - గలియఁబోదము రారె -
సంతసంబున వారిని మనయంతఃపురముఁజేర్చరే ॥ కాం ॥

1. రాజులండరు రాచనగరిభోజనంబులొనర్చుదురు - కీరవాణులు
కోరినల్లాహారఫలములొనర్చరే ॥ కాం ॥

2. అందమౌనద్దాల మేడల - నందరిని జేర్చరే - సుందరాంగులఁ
గూడి మనము విందునారగింతము ॥ కాం ॥

వ॥ రాణులందరిని వష్టిదేవి తనయంతఃపురమునకుఁ జేర్చుకొని, యేడుదివసములు వారిడెందంబులానందించునటుల విందులఁజేయుచుఁ దననగరియందలి శృంగారమంతయుఁజూపెను. అదేవిధముగా రాజైన అహాశ్వేరోషు ఏడుదినములు విందులు జరుపుచు పురుషులందరికిఁ దననగరిశృంగారమును దనయుద్యానవనములను జూపెను. మఱియు నాపిందులో ద్రాక్షరసము

సారాయి కల్లు మొదలైనవి పానముచేయునప్పుడు, విశేషములైన బంగారుపాత్రల నుపయోగించిరి. అవిందానగరు రాజులు సంస్థానాధిపతులునుగాక తనపురమందలి సామంతులందరును సంసేకరింపఁబడిరి. అందరు మహాపానసంపన్నులై యుండునపుడయందున నానాసామంతులు సంతోషగానములు చేసిరఁట.

హిందూస్థానిమట్టు.

(ఆహా) ఎన్న చిన్న బిరదర్ - బల్ - జోర్ జోర్ జోర్ (ఆహా)

1. గున్న తాటికల్లురా - ఇది - పెన్న తాటికల్లురా - చిన్న
చిన్న పాయలలో - చిట్కి మాట్కి తాగిరాహా ॥ ఎన్న ॥

2. ఎంత చెప్పిన తాగవ్వుమా - యింత తెరాసీబ్రితుకు - ఓహో
అంత యింతని చూడక యొకముంతె మోర్ తాగిరాహా ॥ ఎ ॥

వ॥ అంతట రాజు తననగరి వైభవము వర్ణించెనఁట.

హిందూస్థానిమట్టు.

సొగసుగంటిరే - విగతదోషులారా =
యగణితము రాజనగరి వైభవము ॥ సొగ ॥

1. షూషన్ కోటసొంపు - బల్ - మేడల పెంపు - చెలువుగాను
వీధి - లీలవిలసిల్ల ॥ సొగ ॥

2. కాలకాలమున - మేలిపూలుగల్గి - పూలతోఁటలమిత -
లీలవిలసిల్ల ॥ సొగ ॥

[illegible]

[illegible] యూపిం [illegible] మిసరా

[illegible]

3. [illegible] మా[illegible] [illegible] - పొంగగ

[illegible] ॥ పిస ॥

[illegible]

నిమియు [illegible] ॥ [illegible]

వ॥ మంచులు రా[illegible]ను [illegible]ని రా యుగి [illegible]దేవి మొద్ది[illegible]ంజని నోమును బున్నారు.

కథార్థము ॥ వినురా మూమ[illegible]ని మానరా కబురును [illegible] మానినిసీరు - పునరా [illegible]మిమ్మ[illegible] అనుపుగ రమ్మనెనురావె యంబుజనేత[illegible] - [illegible]గము విను హేమగా[illegible]॥ భూనాథులందరు భోజనంబులు చేసి - కూర్చుండియున్నారు [illegible]మలాంగి [illegible]రావే ॥ విననెమాయ[illegible] - మావా[illegible]గల వి యోకొప్పార ॥

వ॥ రాజాజ్ఞను షండులు రాణికిఁ జెప్పఁగా నారాణి చింతా క్రాంతురాలై తనసముఖమందున్న నారీమణులతో నిట్లనియె.

కందార్థము॥ వినరానినుడులువింటిని - మనమున సందేహ మాయె మరియేమందుఁ - జననాథుఁ డెట్లుబిలిచెను - గనరా దీమాయయేమొ కామినులారా - జనములకడకు జనుటయె మేలా = కటకటనావ్రాతయేల నిట్లుండెనో - యెటుగదోఁ పదాయె నేనేమిచేయుదునమ్మ - కామినులారా - యెటువల్పుదాన బాలామణులారా.

వ॥ ఇవ్విధంబున రాణి తనచెలులతో పలుపోసి, పిలువ వచ్చిన షండులంజూచి యిట్లనియె.

సంవాదము.

చాయ "నీకెవరు నీకేమి"

రాణి:—షండులారా (ఓ) సరసులారా - సఖియనాతో - సరసమాడ.

షండు:—సరసమాడువారముకాము - సఖియరో నీనాథుఁ డు - మమ్ముఁబంపెనమ్మ మామాటనమ్మవే.

రాణి:—పొండుపొండుషండులారా- పొగరుమాటలాడనేల.

షండు:—సరెసరే బాగున్నది చాలించునీమాటలు - కోప మేలనమ్మ యోకోమలాంగిరో.

రాణి:—పంతమేలారంతుకీలా - వింతగలిగెఁ జనుందు.

మంమ:—మగనిమాటమీఱిన - మగువలకుఁ జెడు మార్గ - మౌనమగును నీకునీ - మగనివలన.

రాణి:—మంథులారా! సాగిపోవుఁడి - మెండుమాటలాడకుండి.

మంమ:—మెండుమాటలుగావు నీ . మగనికి నీమాటలు ఖండితముగఁ జెల్పెదము వినుము.

వ॥ రాజాజ్ఞపత్రికారము వశిష్ఠదేవి రాణిగారియందున, మంత్రులవార్తను రాజుగారికిఁ జెప్పిరి. అంత రాజు తనసమ్ముఖమునందున్న వారియెదుటఁ జిన్నబోయి, లోనసభవారితో నిట్లనియె.

జంఝూటీరాగము—ఆదితాళము.

ఛాయ " సారసాక్షినాదుస్వప్న. "

1. సారసాక్షిరాకపోయె - సరసులారచూడరె - యేమిసేయు నెట్లుసైఁతు నేమిదోఁపదాయెనా ॥ సార ॥

2. నాదునాజ్ఞమీఱురాణి - వాదులాడె భటులతో - మానభంగమాయెనా - మర్యాదదొలఁగిపోయెనే ॥ సార ॥

3. ధనముధాన్యముండియేల - ఘనతదొలఁగిపోయెనే - మఱి వంజాల నిట్టియవ - మానమెట్లుసైఁతునహో ॥ సార ॥

వశిష్ఠదేవి కిరీటముదొలఁగించుట.

వ॥ తదనంతరంబున రాజు తనసమ్ముఖమందుఁ గూర్చుండి యుండిన సభవారినిచూచి యిట్లనియె.

తోడిరాగము—ఆటతాళము.

1. (నే) నేమిసేయా - వినఁదేయుండి - మీ - మానసమునఁ దలఁ
పోయుండి = మీన్యాయచట్టములువిప్పండి - మీన్యాయ
ములను తగఁజెప్పండి ॥ నేనేమి ॥

2. (ఈ) చానయీసతిమీఁరను - నాయవమానము తాఁగోఁ
రను = (నాం) మనమునఁ గోపముఁదీఁరను- (ఈ) ధనమును
ఘనతయునేలను ॥ నేనేమి ॥

వ॥ ఇట్లు రాజు సభవారిని విచారింపఁగా, మంత్రులలో
నొకఁడగు మెమూకాను, స్వపునిప్రియసతినైనను న్యాయంబుఁ
జేయుటయుక్తంబని రాజునకు నొక్కి వక్కాణించెనఁట.

బ్యాంమస్వరము.

1. జనపతినామొరవినవయ్యా- వరసతి నేరముగనవయ్యా- మాఁ
యిదిస్త్రీసుపెఁగానరయ్యా- యీధరజనులందరిమొదనయ్యా॥

2. జగమున మగుపలకిదెడలిసి - మగలనుబాగరున నెదరించి
తెగునసుదగవులుగల్పించు - తగునిదితెగటార్చుటమంచి॥జ॥

3. రాణికిరీటముఁదొలఁగించి - రాజ్యమువెలుపలకంపించి -
దీనినిసంతటఁజాటింప - దేశాధిపులకు నిదిమంచి ॥ జన ॥

4. మన్నువనామొరవినవయ్యా- నిక్కమయిది మదిఁగనవయ్యా-
గర్విష్ఠనపట్టిబదులుమంచి - చక్కనివనితనుగనవయ్యా॥జ॥

వ॥ మెమూకాను చెప్పిన సలహా రాజుగారికిని నచ్చటఁ
గూర్చుండియుండిన సభవారందరికిని యుక్తమైనదనితోఁచినం

నా నవ్విచేసిని బలాత్కారముగా నాసభయెదుటికి రప్పించి యా మెత్తరన్నుమీఁదనుండి కిరీటమును దొలఁగించి రాజ్యము నుంచి వెళ్లఁగొట్టించుసమయంబున రాణి తనచెలులతోని ట్లు పలుకఁదొడఁగె.

పున్నాగవరాళిరాగము—ఆదితాళము.

1. కాంతలారా - కాంతలారా - కాంతలారా నేనేమి సేతు॥ కా॥
2. నామీఁదకోపావేశమున - నాయవనీనాథుఁడిట్లుచేసె ॥ కా॥
3. నామీఁదనేఁగనుఁగొనలేక - నానాథుఁడిట్లుచేసెనమ్మయ్యా॥ కా॥
4. పరులమాటలనుసరించి - పురుషుఁడునన్నిట్లుచేసె ॥ కా ॥

వ॥ ఈవిధంబున రాణి తనచెలులతోఁ జెప్పుచు విలపించి ప్రాణనాథుని సన్నిధికిం జని యిట్లనియె.

పీల్లురాగము.

1. ప్రాణేశననువీడ - పాపమేమిఁగోచూడ = భూనాథునకుఁ బాడియా - దీనిఁజేయ ॥ ప్రా ॥
2. నమ్మితిజననాథా - నన్నుఁగాచెదవని = నమ్మకద్రోహము నన్నిట్లువీడ ॥ ప్రా ॥
3. ఇంతవేడుక యంతమీ - చింతయేవింత = యీయంతఃపుర కాంతి నాకింతెప్రాప్త ॥ ప్రా ॥

వ॥ రాణి యిట్లువెంత వేఁడుకొనినను, రాజుగారు మన్నింపనోలక పలుకకనందున నారాణి తిరుగ నిట్లనియె.

చాయ "[illegible]"

ఏలయాడుగిపో నాధా - యేమిపలుకవో ఆహా ॥ ఏం ॥
ఈవిధమునను జేసి వేరెవ్వరు లేకనే - వెడలనేటికి - నాకీ -
జీవమేటికి నాహా ॥ ఏం ॥

1. దురితమన్నరాదా - నన్నుఁ జెరలననఁగలేదా - కరముమీరఁ
గాని - నాపైఁగినుకఁ జేసేయహా ॥ ఏం ॥

వ॥ రాణి యెంతవేఁడుకొనినను రాజు మధుపానంబుచే మైమఱచి పండులను [illegible] రాణిని బలాత్కారముగా సభాస్థానమునుండి వెళ్లఁగొట్టించెనఁట.

సీత॥ వ॥ మధుపానము దాసక్తిగలవారికి చెప్పనలవిగాని కీడులుమూడుట సహజమని యెల్లరకును నిదర్శమేగదా - యీ రాజుగారు విస్తారముగా త్రాగుటవలన సహధర్మచారిణిని వెనుక ముందాలోచింపక, పదిమందిలో [illegible] బలాత్కారముగా వెళ్లఁగొట్టెనుగదా.

వ॥ రాజుగారుచేసిన విందు భుజించినవారందరు సెలవునొంది వారివారిస్వస్థానములకు వెళ్లిరి. అంతట రాజు తననిషా నిండి తెప్పిఱిల్లి, తనభార్యయైన పద్మినీదేవికి దానుజేసిన యపకారమునుగూర్చి తలపోయుచు విలపించెనఁట.

చాయ "సుతుడెందుఁబోయెను."

సతినెడఁబాసినేగతిగాననైతినహా - వెతలపాలైతినహా॥సతి॥

1. కోటవింతలఁజూపఁ - గోరినవిందులఁజేసి - మేటి - నాబోటి -
నీనాఁటియందున - బాసితి ॥ వెత ॥

2. కల్లుసారాయి త్రాగి క్రైస్తవనామము మరచి - కోరి యీపాటి -
నానారని - నేఁబిలిచితి ॥ వెత ॥

3. ముత్యాలబొంతినిఁగోలు - మోహనాంగినిఁబాసి - ఘనముగా -
ఈధనము - ఈజనము నాకుండినదేల ॥ వెత ॥

4. పరుషవాక్యంబులు నమ్మి - పురము వెడలించితి నిన్ను రాణి -
కిర్వాణి - ప్రాణేశి - నీవెందుఁబోతివి ॥ వెత ॥

హాస్యము.

వ॥ మరియు రాజు తనమానసంబున నిట్లుతలపోసెనట.

హిందుస్థానిమట్టు.

1. అకటాతరుణీ - యెచ్చటనుంటివో - ఒకనాఁడు నినుఁబాయ -
సుకుమారి నాసుదతి ॥ అక ॥

2. కలికినిన్నుఁబాసి - బలుచింత నేఁగాళేఁ - గలనా - లలనా -
కల్లనైన నిలనే ॥ అక ॥

3. సముదారగుణఖనీ - విమలసువచనా - రమణీ - కమనీ -
యమణీ సుమవాణీ ॥ అక ॥

వ॥ ఇట్లు రాజు వష్టిదేవినిగూర్చి వర్ణించుచు విలపించుచున్నసమయంబున మంత్రులలో నొకఁడిట్లని యోదార్చెనట.

సీ॥ కమలాక్ష నీవేల ♦ కంటి నీరొల్కెదు
కాంతవష్టి యుఁగాక ♦ గతియు లేదె
కోరినకన్యలు ♦ కోమలాంగులునుం
దరణుందుమనకు నే ♦ కొదువ లేదు

నలుదిక్కులందుండి ♦ నెలఁతలసమకూర్చి
వలసినకన్యను ♦ నిలువఁబంపి
పెష్టికిమీరుగ ♦ వరకన్యవరియింప
వచ్చునుమీరలు ♦ వసుధనాథ
గీ॥ చింతసేయకుమానీవు ♦ చిత్తమందు
వ్రాయుఁ డెల్లవారికిఁ జీటు ♦ వరుసగాను
పంపడము చీట్లనెల్లను ♦ బంట్లచేత
సన్నియున్నమకూడుఁ గ్రి ♦ మాగతముగ ॥

వ॥ ఇట్లు మంత్రిచెప్పిన సలహా రాజును సభవారును సమ్మతించిరి. అంతట వారుగుమస్తాలను పిలిపించి నలుదిక్కుల కన్యలను రాజుగారినగరునకుఁ జేరునట్లు తాకీదులు వ్రాయించి హర్కారులద్వారా పంపించిరఁట.

హాస్యము.

వ॥ సకలదేశములనుండి కన్యలను సమకూర్చి రాజనగరి కన్యలమీఁద పెద్దగానున్న నపుంసకుఁడగు హేగె వశమందుంచిరి. ఆకన్యకలలో నెవరియందు రా జిష్టపడునో యామెను పట్టపుదేవిగాఁజేయుటకు ప్రతిదినము ఒకకన్యక రాజుగారి శయన గృహమునకు పోవునట్లు ఏర్పాటుచేసిరి. అట్టిసందర్భములో పేదవాడైన మొర్దెకై అనెడు యూదుఁడు తనయన్నకుమార్తె యగు ఎస్తేరు తలిదండ్రులు లేనిదైనందున తానే పెంచుకొను

చుండి, రాజాజ్ఞప్రకారము ఆయువతిని అంతఃపురంలో చేర్చెను. ఇట్లుండఁగా ఒకనాఁడు రాజుగారి శయనగృహముసకుఁ బోవుటకు ఎస్తేరునకు వంతువచ్చినందున ఒకదాసి ఆమెను వెంటఁ బెట్టుకొని పోవుచు ఆమెతో నిట్లనియె.

హిందూస్థాని రాగము—ఆదితాళము.

వాయ "రాజీవముఖిరావె"

రాజీవముఖిరావె- ఆ- రాజాధిరాజునీ- తేజము మెచ్చునమ్మ॥

1. భూతలమండలి - పొలఁతులందరు నా - భవనంబును జేరి - భూపాలునితోఁ - గలసిరేమో - రాజువలచనేమో - యందు నిలిచిరేమో - చిన్నారి - పొన్నారి - చిట్టిపట్టిబిరాన॥రా॥

2. సుందరిసీదగు - సొగసునిదానము - నిందునఁగాని మఱి యెందునఁగానము - కుందరదన - శరదిందువదన - విను మందగమనా- నీగారాబునీముద్దులూరఁ బాలించుఁగాని॥రా॥

వ॥ ఇట్లు లాదాసి తన్నుఁబొగడుచు వెంటఁ బెట్టుకొనిపోవు సమయంబున ఎస్తేరు తనయిష్టదైవమును స్తుతించెనఁట.

హిందూస్థానిమట్టు.

దేవదేవనిన్ను స్తుతిఁజేయుదుఁ ॥ దేవ ॥

1. కావవె నన్నిలఁగరుణాకరుండా- ధ్యానమునిన్నే - నిత్యమనాను॥

2. వామగోచరా - ప్రభావకరుఁడా - నీచరిత మెన్నఁగాఁదరమే॥

వ॥ దేశమందుఁగల ఘనరాజులుఛత్రికలును సంస్థానాధిపతుల యువతులును పిలువగల వస్త్రాభరణములతో నాఁడంబ

రముగా రాజాశయనగృహమునకు వెళ్లుచుండిరి; గాని రాజు వారిలో నెవరినైనను పట్టపుదేవిగా చేయుటకు ఇష్టపడ లేదు. కాని తనప్రేమ పేదరాలైన ఎస్తేరుపైని పొరలునట్లు దేవుఁడు చేసినందున రాజు ఎస్తేరు సౌందర్యమునుజూచి జాలిపడి యామెను పట్టపుదేవిగా నంగీకరించి వష్తిదేవి కిరీటమును ఎస్తేరు శిరస్సుపైనుంచి ఆమెను వర్ణించెనఁట.

చాయ “ చెలి లేపాయెమెన్నఁదరమా. ”

కాంతరూపమెన్న నేరితరము - అప్రికాశమాసీలవేఁపూఁ
బోణి ॥ రూప ॥

1. పసిఁడిముద్దచాయ బాగుమెరుఁగుమేను - వసుధవదియొంటేం
డ్లుపాయి - నై - రసితమొప్పచిరంజీవి - రోజసుమముఁ
బోలుమోముదేవి - దిక్కులసమాననేత్రిములదీపి - ప్రీతినొ
సఁగు మానసముననెసఁగ భక్తినాపి ॥ రూప ॥

నీతి—వ॥ సింహాసనమునుండి శక్తిమంతులను పడఁద్రోసి దీనుల నెక్కించెననెడు వేదవాక్యము దీనురాలైన ఎస్తేరు విషయములో నెఱవేఱెను. కనుక లోకములో ఘనతఁగోరెడువారికంటె పేదలైనను దైవభక్తిగలవారిని దేవుఁడు దీవించునని దీనివలన తెలిసికొనఁగలము. ఆదినమున రాజు విందుచేయించి భుజించినపిమ్మట రాజును ఆ నవీనరాజ్ఞియు సింహాసనాసీనులై యుండఁగా నుల్లాసగానంబులు చేయఁబడెనఁట.

స్థ

(హామానుకుట్ర.)

వ॥ ఎస్తేరు పట్టపు దేవిగా నంగీకరింపఁబడినపిమ్మట, ఆ యువతిని పెంచుకొనిన పినతండ్రియగు మొర్దెకై తనకుమార్తెను న్నతస్థితికిఁ దెచ్చిన ఘన దేవుని స్తుతించుచు ఎస్తేరుదేవి మేడ దగ్గర వెయిలెనఁట.

స్వసాయ.

1. దేవప్రియా నాస్వామినీ వెరా - పాలకుఁడ పాలింపఁగా - జాలమేలరా ॥ దేవ ॥

2. ఇందుఁగూడినజనులందరు నీదయ - పొందగానుజూపి - యా- నంద మొసఁగరా ॥ దేవ ॥

3. భక్తినియ్యరా - ఆసక్తినియ్యరా - ముక్తిమార్గయుక్తిఁజూప శక్తినీదేరా ॥ దేవ ॥

వ॥ ఇట్లు మొర్దెకై దేవునిస్తుతించుచు ఎస్తేరు మేడ క్రిందకూర్చుండి యుండువాఁడు. ఇట్లుండఁగా మంత్రియగు హామాను మొర్దెకైనిజూచి

దాయ " ప్రభువాపంపుమా నీకుభవగ్గమునిమ్మ. "

హామానునువినరా - యహశ్వేరోషుమంత్రినిరా॥హా॥

బలువైనగు నీరాజ్యప్రజలను - ప్రభునకు మారుగపాలియ

చెడుఘన ॥ హా ॥

1. రాజుగారు నన్ను నెంతో పూజించుచునుదినరా - వరుసప్రతి
ష్టలు తరుగులేక యీ - పురజనులందరు పూజించెదుఘన॥
2. నాదునాజ్ఞ తోడు లేశము - మీరఁడు ఘనుఁడెవఁడు - చెప్పి
నట్లు తాఁజేయునుమరి నే - దప్పినవారిని దండించెదుఘన॥

వ॥ హామానతిగర్విష్ఠుఁడైనందున జనులందరు వినయ
విధేయులై తన్నుమ్రొక్కుచుండిరి. కాని దైవభక్తిగల మోర్దెకై
యతనికి మ్రొక్కఁడయ్యె. అది యూదుల యాచారముకాదు.
అంతట హామానతనిపైని పగవహించి మోర్దెకైనే చంపించుట
స్వల్పకార్యమనియు, ఎస్తేరు రాణిస్థితికివచ్చినందున యూదు
లందరు నితనివలెనే గర్వముతో నిండియుందురనియు నూహించి
వారి నొకేదినమందు చంపవలెనని యోచించెనఁట.

శంకరాభరణరాగము—ఏకతాళము.

1. హామానుఁడదిచూచెను - వానికామమేయనియెంచెను
తామసంబుఁబెంచెను - వానితక్షణంబెదిరించెను ॥ హా ॥
2. యూదజనులందరిని - మొ - రూర్ధుకైతోఁగూడను -
పాఁడుతో తెగనరకను - బహు - మోదమలరఁగోరెను ॥హా॥
3. పన్నెనొక్కయుక్తిని - నృ - పాలునికిఁదెల్పను - తిన్నఁ
గానుబోయెను - రాజు - సన్నిధినిచెప్పెను ॥ హా ॥

స్త్రీలు—వ॥ లోకములోఁ దమ్మునే ప్రజలందరు ఘన
పఱుపవలెనని కోరునట్టి కొందరుకలరు. ఈకూర్రుఁడైన

హామాను మొర్దెకై యొక్క నామమునుగాని తనజనాంగమును రాజసన్నిధిని చెప్పక యుక్తిగా కుట్రవాక్యములతో పలికెను.

మోహనరాగము—చాపు తాళము.

1. రాజా మనరాజ్యమునందున్న యీజనంబులో - నేజనపతి యాజ్ఞ వినని యొకజనంబుగలదయా ॥ రాజ ॥

2. సరిగా మనన్యాయవిధులనెఱింగియు లోఁబడరయ్యా - మరి వారిన్యాయవిధుల - నెరుఁగు మనకుమరుఁగయ్యా ॥రాజ॥

3. ఒప్పుగానిప్పగిదిని నాకు - నప్పగించిన నొప్పు నే - తప్పక వారందరిని - చెప్పలుగఁగూల్తునో ॥ రాజ ॥

వ॥ ఇట్లు మంత్రిసుషువఁగా రాజు కోపావిష్టమానసుండై యట్టివారి నేమిచేయుదుమని మంత్రినడుగఁగా, వారినందరిని ఒక్కనాఁడె నాశనము చేయునట్లు తాకీదులువ్రాయించి నలు దిక్కులకుఁబంపుట యుక్తమని చెప్పెను. అందులకు రాజు వెనుక ముందాలోచింపక నీయిష్టప్రకారము చేయుమని చెప్పెను. అంతట మంత్రి గుమాస్తాలను పిలిపించి యూదులందరిని పండ్రెం డవనెల 13-వ దినమున నాశనముచేయునట్లు తాకీదులువ్రా యించి రాజుముద్దుటుంగరముచే ముద్రించి నలుదిక్కులనున్న సంస్థానాధిపతులకు హర్కారులద్వారా పంపించెనఁట.

హాస్యము.

వ॥ ఆదినములయందు రాజుగారి సేవకులలో బిగ్దాలు

తేరెషులను వారిద్దరు రాజును చంపుటకు పొంచియుండగా మొర్దెకై తెలిసికొని యీసంగతి రాణిగారికి తెల్పగా నామె యీసంగతి మొర్దెకై పేరిట రాజునకు తెల్పెను. అంతట రాజు ఆయిద్దరిని పిలిపించి విమర్శించెనట

పార్సునకు బదులుగాజరుగును.

1. రాజు ప్రద్దాలు తేరెషులను విమర్శించుట
2 నిజముకనుగొని యీరాజద్రోహులను నురిదీయించుట.
3 ఆసంగతి దినచర్యగ్రంథములో వ్రాయించుట.

వ॥ హామానుచేసినకుట్ర నలుదిక్కులనున్న యూదులు విని ప్రలాపించుచుండగా మొర్దెకై తెలిసికొని, పైబట్టలుతీసి పారవేసి గోనెపట్టకట్టుకొని బూడిదలోగూర్చుండి విలపింపసాగెను. రాణి యదికనుగొని క్రొత్తవస్త్రములు దాసియగు హాతాకు చేత పంపించెనుగాని, తానవి గైకొనక యిట్లని కబురుపంపెనట.

జంఝూటిరాగము — రూపకతాళము.

1. రాజదేవికిదెల్పరమణి - రాజునాజ్ఞను - రాజ్యమందలి
యూదజనుల - ప్రాణరక్షకై ॥ రాజ ॥
2. క్రూరుడైన హామానుకుట్ర - కుదురుగదెల్పి - ఘోర
హింసనుండిమమ్ము - దూరమొనర్ప ॥ రాజ ॥
3. రాజుసన్నిధికేగి - రాణి - రాజితంబుగ - రాజునాజ్ఞను
మార్చి - మాకురక్షసేయను ॥ రాజ ॥

వ॥ ఈమాటలు హతాకు రాణికిఁజెప్పఁగ నారాణి యిట్లని కబురుపంపెనట.

ఆనందభైరవి—ఆదితాళము.

1. రాజును వేఁడుట నాకరిమా - రాజునుజేరుట దుస్తరము - రాజులంతఃపురములనుండరు - రాజులయాజ్ఞలు ఖండితముల్ - రాజులఁజేరనురాదెవరు ॥ రాజ ॥

2. ధరనాథునియంతఃపురము - దరిఁజేరుట కెవరికిఁదరము - ధరయేలికపిలువనినరునికి - తా - వర - దండముచూపక యున్న - మరణముదొరలుననునాజ్ఞ ॥ రాజ ॥

వ॥ పారసీధర్మశాస్త్రప్రకారము రాజాజ్ఞయైననేకాని యెవరును రాజుసమ్ముఖమునకు పోఁగూడదు. ఒకవేళ నెవరైనను వెళ్లినచో, రాజు తనచేతనున్న బంగారుదండముచూపని యెడల మరణముసిద్ధించునుగదా. ఇంతఖండితమైన యాజ్ఞయుండఁగా నేనెట్లు రాజుసన్నిధికి పోఁగలనని రాణి కబురుపంపెను. అందులకు మొర్దెకై తిరుగ నిట్లని కబురుపంపెను.

ధన్యాసిరాగము—ఆదితాళము.

1. సారసాక్షికిఁజెప్పరే - యీమాటలు ఎస్తేరురాణికిఁజెప్పరే - ఘోరాజ్ఞకు యూదవారలందరుఁగూల - నీరజాక్షియుఁగూలదా ॥ ఈమాటలు ॥

2. తరుణిమమ్ములవిడిచిన యాకరుణాళుఁడు - పరమదేవుండు విడుచునా - మరియొక్కదిక్కునుండి మానితంబుగమాకు - సరగసాయముసంపడా ॥ యీమాటలు ॥

3. సుందరాంగినిరాణిగా - ముందుగఁబంపె - నిందుకేమో
దైవము - బంధురంబుగనీని - నింపుముఖికిఁదెల్పి - చెంద
మందొప్పఁజేయరే ॥ యీమాటలు ॥

వ॥ ఇట్లు మొర్దెకై ఖబురుపంపఁగా ఎస్తేరు తనపినతండ్రి మాట నిరాకరింపలేకయు, తనప్రజలనాశనము సహింపలేకయు రాజుసన్నిధికిపోవుటకు నిశ్చయించి, అంతఃపుయము మూఁడు దినములు ఉపవాసప్రార్థన చేసెనఁట.

హిందూస్థానిరాగము — రూపకతాళము.

1. సుందరాంగిసాక్షిచెందముందునప్పుడు - కుందికుందియేడ్చి
యిటులఖబురుబంపెను ॥ సుంద ॥
2. మనసునిల్పిమదనిమూఁడుదినములంతయు - శౌనక యన్న
పానములును - తనకై వేఁడను ॥ సుంద ॥
3. సరసిజాక్షినృపునిఁజేరఁ - జొరవఁజేసెను - మరణమొంద
కున్న నేను - మరణమొందెదనే ॥ సుంద ॥

వ॥ ఇట్లు రాణిప్రార్థించి యీదుర్మార్గునివలన చంపఁబడుటకంటె, నాభర్త చేతిలో చనిపోవుటమేలని తెగించి నిజదేవుని స్తుతించుచు రాజుసన్నిధికి వెడలెనఁట.

స్వచాయ.

1. దేవాదిదేవదయతో నన్నుఁబూనిప్రోవరా - పూనిప్రోవరా
యో - పరమపావన ॥ దేవాది ॥

2. పాపము నీలోకములో పంటపండఁగా - గట్టిగా నీఖడ్గముతో
కొట్టివేయుమా ॥ దేవాది ॥

3. కరము లెత్తివేఁడెదను మొరనువినుమురా - మొరనువిను
మురా - దేవా - పరమపావనా ॥ దేవాది ॥

వ॥ ఇవ్విధంబున రాణి రాజును సవినాపింపఁగా రాజు బాలిపడి తనబంగారుదండెమును చూపి ప్రియకరమగు వచనములతో నిట్లనియె.

పాట్యమట్టు.

1. నీలవేణిపూఁబోణి - స్త్రీలలోరాణి - నేలలోఁబుడమిన్ -
వేవేలకునురాణి ॥ నీల ॥

2. తరుణి యంతఃపురమువిడిచి - సరగరానేల - అరుణునిమిం
చు నెరపేఁకన్నులకు ॥ నీల ॥

3. భామరో నీవేమికోరిన నీమనవిపించెదన్ - నీమమున సర్థ
రాజ్యంబునైన సరే ॥ నీల ॥

వ॥ అందునకు రాణి యిట్లని మనవిచేసెనట.

మ॥ లోకపాలకసద్గుణాత్మక ♦ లుబ్ధశిక్షకబోధవవే
నాకు నీభువిదిక్కు లేదుర ♦ నాధనీవుదలంకినన్
నీకుమొక్కెద నీవుహామను ♦ నేఁటిపిందాభాజించి సు
శ్లోకహార్షముగూర్చవే దయ ♦ జూఁగవే కరుణానిధీ!

వ॥ రాణి యిట్లనఁగా రాజుపిని మఱియు నిట్లనియె.

పాత్రివుట్లు.

1. సరసిజనేత్రిసరగునమే - మరిగెద మదిముదమొప్పఁగను
ధరవరరమణీమణిరో - వరమడుగవే ॥ సర ॥

2. సారసాక్షి నీమనోజ్ఞ - సాధుచిత్తవృత్తినిఁ - భూరిప్రేమ
తోడనిచ్చు - భోజనంపువిందునుఁ - గౌరవంబుతోడఁ జేకొంటి-
గోరివత్తునివ్వడే- సారకీర్తిహామనుండుసంగునంగూడియుఁ ॥

వ॥ రాజుగారు రాణిగారిమనవి నంగీకరించి యామెను
తనయంతఃపురంబునకు సాగనంపి తనమంత్రియగు హామానుతో
విందునుగూర్చి మాటాడి యిద్దరు కలసిపోవుచుండఁగా, హామా
ను మిగుల డంబముతో వెళ్లెనఁట.

హాస్యమునకుబదులుగా జరుగును.

1. రాజు హామానులువెళ్లి రాణి సిద్ధపరిచినవిందు భుజించుట.
2. రాజునుపిలిచినకారణము రాణినడుగుట.
3. రెండవదినము విందునకువచ్చినయెడల నాకారణముఁజెప్పె
దనని రాణిచెప్పుట.
4. హామాను విందునుండి తననగరికివెళ్లి తనకుమ్రొక్కని మోర్ధ
ఖైని నురితీయించుటకు నేఁబదిమూరల యురికొయ్యను సిద్ధ
ము చేయించుట.
5. రాజు తన మేడకుఁజేరి, నిద్రపట్టనందున దినచర్యగ్రంథమును
తెప్పించి చదివించుట.

6. మొర్దెకై రాజునకు రాకయున్న యపాయమును తప్పించిన సంగతిని జ్ఞాపకమునకుఁ దెచ్చుకొనుట.

7. మొర్దెకైకు చేయవలసిన మేలునుగూర్చి తలంచి, హామాను ను పిలిచి సలహాయడుగుట.

8 నన్నే ఘనపరుచునని హామాను యుక్తిగా సలహానిచ్చుట.

9. తాను చెప్పినట్లు మొర్దెకైకు చేయుమని రాజు హామానున కాజ్ఞాపించుట

10. రాజాజ్ఞప్రకారము హామాను మొర్దెకైకు రాజవస్త్రములను ధరింపఁజేసి యూరేగించుట.

11. హామాను సిగ్గుతోను, కోపముతోను తననగరికి వెళ్లుట.

12. రెండవసారివిందునకు హామాను రాజువెంట రాణినగరికి వెళ్లుట.

13. రాజు తన్నుఁ బిలిపించిన కారణము రెండవసారి రాణినడుగుట.

హిందూస్థానిమట్టు.

1. (నీ) మనవినివినెదనుజెప్పవమా - వనితరోషునముగ -
నీకనుకూలమునఁ - జేయఁగనునుంటి ॥ నీ ॥

2. అనుమానము నీమనమునునుంపకు - వినురాజ్యమునను సగము - నైనను నిచ్చుట కనుమతియామె - నిదివినుమా -
మదిగనుము - మరినమ్మము ॥ నీ ॥

వ॥ రాజు యిట్లనఁగావిని రాణి యిట్లనియె.

పీల్వా రాగము.

హా ప్రాణనాథా - ఆయుష్యేశా - మా ప్రాణములు గాయు మనుచేటు నామనపి ॥ హా ॥

1. నేను నాప్రియజనులతో - నీల్గుటకొఱకు - పూనితినిగదా - నా నాథవినరా ॥ హా ॥

2. దాసత్వమైయున్న దాసికివగవక - హా సామి - నీచవధ - యనిచింతించెదను ॥ హా ॥

3. బన్నముదప్పించి - ప్రాణదానముఁ జేసి - మన్ననఁ జేయవే - నన్ను నాప్రియజనక ॥ హా ॥

వ॥ రాణి యిట్లనుచుండఁగా రాజు రౌద్రావేశంబుతో నిండినవాఁడై రాణితో నిట్లనియె.

బేహాగ్ రాగము—ఆదితాళము.

1. వరపురిజనులలో మఱిమంత్రులలో - దురితము దలఁచినవాఁ డెవఁడు - మరి రాణిని తనజనులను జంపను - ధరఁ బూనిన శూరుండెవఁడు ॥ ధర ॥

2. రంగుగ నాపురికింగగు రాణిని - భంగముఁ జేసెడు భటుఁ డెవఁడు - అంగనాజనులను - పొంగుచు జంపక - రంగము చేసిన వాఁ డెవఁడు ॥ ధర ॥

3. జలరుహనేత్ర సలలితగాత్రి - కలఁగక చెప్పవే ఖలునిపుడే - తలవరులధిపతికప్పగించియు - తలనరికించెదవానిపుడే ॥ ధ ॥

వ॥ అందునకు రాణి యిట్లనియె.

చాయ " భాలరా వేపోలనీ. "

1 ప్రాణనాథ నీదుమంత్రి పన్నినదుర్యోచన - ప్రాణభీతిగల్గెను
నా - ప్రజలుయూదనఖులకో ॥ ప్రా ॥

2. చక్కనినాజనుల సన్నునొక్కనాఁడెచంపను - నిక్కమైన
నీదుముద్ర - నొక్కియుంపంపించెనో ॥ ప్రా ॥

3. ముందుగా నీకుట్రఁదెలుప విందుఁజేసిపిలిచితి - మంత్రివరుని
ద్వేషమే యీ - తంత్రముగావించెనో ॥ ప్రా ॥

4. ఇంతఘోరకృత్యము మీచెంతనున్నమనుజుఁడు - మంతన
ముసఁదలఁచి తన - పంతముసాధించెనో ॥ ప్రా ॥

వ॥ ఇట్లు రాణి విలపించుచు మంత్రిచేసినకుట్రను రాజుతోఁ నుడువఁగా, రాజు రౌద్రాంపకోపమోపఁజాలక విందాగదనుండి తోఁటయొక్క ఆవరణములోనికివెళ్లెను. అంతట మంత్రి తత్తర పడి రాజదేవపాదములు పట్టుకొని తనప్రాణము రక్షించుకొనఁ జూచెను గాని యారాణియులేచి యంతఃపురమునకు వెళ్లియుం డెను. అంతట హామానేమియుచేయుటకుఁదోఁచక మూర్ఛిల్లిన వాఁడై రాణిశయ్యపైని పడిపోయెను. తదనంతరమున రాజు తోఁటలోనుండివచ్చి రాణిశయ్యపైని పడియుండినమంత్రినిజూచి, నేనుండఁగా వీఁడు రాణిశయ్యపై పరుండునాయని యోచించుచుండఁగా, సేవకులలోనొకఁడు మోర్డిఖైని ఉరిదీయించుటకు హామాను తయారుచేసి తనయావరణములోనుంచియున్న యేఁబదిమూరలకొయ్యనుగూర్చి రాజుతో నుడివిరి. అంతట రాజుగా

రాయుకికొయ్యమీఁదనే వీని నురిదీయుఁడని తలవరుల కాజ్ఞాపిం పఁగా హామాను తనమీఁదికివచ్చిన ఘోరమరణమునుగూర్చి విలపించెనఁట

హిందూస్థానికాపీరాగము.

చాయ " అన్యదేశము. "

1. అయయ్యో యెంతమోసమాయనేమిసేయుదు - చయ్యన
నాపాలిటివిధిచలమున నిటుచేసెనే ॥ అయ ॥
2 ఘోరమరణదండనమే కోరితెచ్చుకొంటినే - నేమిసేయు
దేమనందు నెటుదోఁచదాయనే ॥ అయ ॥
3. అకటా యీఘోరశిక్ష యెటులఁదొలఁగునయయ్యో -
కటకటా - యీ - నృపుడు నాతోకఠినవాక్యాలాడెనే॥అ॥

నీతి—వ॥ ఎవరుత్రవ్వినగోతిలో వారేపడుదురు. కనుక పరులపై కుట్రలుచేయువారికి నాశనమేకలుగును. ఇట్లు పలపోయుచున్న మంత్రినిజూచి రాజాగ్రహంబుతో నిట్లనియె.

బ్యాండుమట్టు.

1. చాలునోళలా - అహో - చాలునోళలా = అగ్గలముగనోరు
విడిచి - యెగ్గులెన్నవలెనెనీవు - సిగ్గులేకమాటాడెదవు॥చా॥
2. రాజ్యమిడుఁడిమాటలేల పూజ్యసఖుఁడకావునీవు - వాద
మేలనీతోనాకు ॥ చాలు ॥
3. తొలుతనిన్నునమ్మి పురము - పొలఁగఁజేయలేదెపొంగి -
తొలఁగవలయునీవయిపుడు ॥ చాలు ॥

వ॥ ఇవ్విధంబున రాజు మోమాటమేమియు చూపక అతని తలవరుల కప్పగింపఁగ వారతని కొనిపోవుసమయమున నా మంత్రి యిట్లని విలపించెనఁట.

సింధుకమాచ్ రాగము—ఆదితాళము.

1. మనుజులధనమా - మనుజులమానమా - ననువిడనాడిచనె దరెనేఁడె ॥ మ ॥
2. జననాధుని ఘన - యనుమతిబోన - చనిపోవుటనొన - టనువ్రాసెనునా ॥ మ ॥
3. న్యాయమభటులు - చేయనునిటుల - కాయకత్తణము తీయనియరిని ॥ మ ॥
4. నాయురికొయ్య నాకొరకైయ్యె - యెవ్వరిగొయ్య యయ్యోవారికేగా ॥ మ ॥

వ॥ ఇట్లు మంత్రి విలపించినపిదప రాజాజ్ఞప్రకారము తలవరులతనిని ఉరితీసిరఁట. యూదులు మరణమునుండి దమ్మును రక్షించుకొని పూరీముపండుగ నాచరించుట.

వ॥ ఆదినములలో రాజు మొర్దెకైను తనసన్నిధికి పిలుచుకొని యతనితో నిట్లనియె.

చాయ "ఇంతలోనే పోవమాకిది యెంతచింత."

1. సాధుసజ్జనవందితా - ఘన - యూదజలాధారకా నాదురాజ్యమందున మర్యాదపరుఁడవునీవెగా ॥ సాధు ॥

2. కోటలోఁ గలమంత్రులలో - మేటిగా నినుఁ జేసెదన్ -
శత్రువుల హామాను ప్రతిగా - కోటపాలనఁ జేయుమీ ॥ సా ॥

3. మంగళంబగు రత్నమయాపు - ఉంగరము చేకొనుమయా -
బెంగ లేశంబైన లేక - సంగతులు సరిచూడుమీ ॥ సాధు ॥

వ॥ ఇట్లు రాజు మొర్దెకైను ప్రధానమంత్రిగా సంగీకరించినపిమ్మట, రాణి రాజసన్నిధి కేఁగి యిట్లనియె.

చ॥ జనపతియాజ్ఞ లేనిపను జక్కఁగ వ్రాసినముందు వ్రాఁతలన్
ఘనముగ రాజముద్రనిడి గాటముతోఁ దను జాతియుండఁగన్
తనప్రజలైన యూదులకుఁ జక్కఁగ ప్రాణము లుంచు రాణియున్
మనమునఁ జింత నొందుచును మానవనాథుని వేఁడఁ బోవఁగన్ ॥

వ॥ ఇట్లు రెండవసారి రాణి రాజును సమీపింపఁగా.

సవరోజు రాగము — చాపు తాళము.

1. రాణి తెల్పుమీ - రాకసరోజ - పూఁ - బోణి కోరిన -
దానినిత్తు నీ ధరణిన్ ॥ రాణి ॥

2. సరసిజదళనేత్రి వినుమీ - నా - మొరయు బంగరుపట్టి -
కరుణను గనుమీ ॥ రాణి ॥

3. వనితముద్దులొలుకు పలుకులను - విని నా మనమునందున
భారి - నెనరును పొంగె ॥ రాణి ॥

వ॥ అప్పుడు రాణి రాజుసన్నిధిని సాష్టాంగపడి విలువయైన యాభరణములను మించు కన్నీళ్లతో తనప్రజల ప్రాణరక్షకొఱకు మొఱఁబెట్టెనఁట.

పీల్వరాగము—చాప్ తాళము.

1. శరణాగతజనపోషణచణ- విను- ధరమున వ్రాసిన వ్రాఁతలను= మఱవకదుంపవే - బిరబిరకరుణతో - ధరజనులందరు నెరుఁగుటకై (యీ) ॥ ధర ॥

2. కరుణానిధి నామొరవిని యూదుల - పరితాపము లెడఁబాపఁగదే ॥ మఱవక ॥

3. మఱిమఱి మ్రొక్కెద వరగుణనరవర - పరహింసను బరిమార్పఁగదే ॥ మఱవక ॥

వ॥ అందునకు రాజు చింతాభారముతో నిండుకొని ముందు ముద్దుటుంగరపుముద్రిలను కొట్టివేయుటకు దేశచట్టము లొప్పవుగనుక యూదు లాదినమున నాయుధధారులై తమ ప్రాణములను కాపాడుకోవచ్చునని యాజ్ఞనొసఁగెను.

పార్సునకు బదులుగా జరుగును.

1. యూదులు తమశత్రువులను హతముచేయుట.

2. పూరీముపండుగ నాచరించుట.

సీ॥ ఈశ్వరుఁడు వారిర ♦ క్షించినదినమందు
యూదులందరుఁగూడి ♦ యొక్కచోట
గొప్పపండుగఁజేసి ♦ కూర్మిమీరఁగ దేవుఁ
బూజించిరంతయు ♦ భూతభక్తి

తరతరంబులువారు ♦ దగనాచరింపఁగ
పూరీముపండుగ ♦ స్వేరునిడిరి
చారుచరిత్రి యె ♦ స్తేరుచేసినపని
ధరణిలోజనులెల్లఁ ♦ దగనెఱింగి
గీ॥ పాపజనులకొఱకు ♦ పావనుఁడీశుడు
తండ్రిదేవునికడ ♦ తగమొరలిడి
ప్రాణమిచ్చితుదకు ♦ ప్రాపునుజూపిన
తెరఁగుదెలిసికొనుఁడు ♦ తెలివిసుండు ॥

నీతి—వ॥ ఎస్తేరు తనప్రజలప్రాణరక్షణకొరకు దేవునడిగినట్లు మనరక్షణనిమిత్తము క్రీస్తు తండ్రియెదుట మనవి చేయుచున్నాఁడు.

మంగళము.

1. మంగళమేమెస్సయాకు - మంగళమేమాన్యునకు
శృంగారప్రభువునకు - సద్ధర్మశీలునకు ॥ మంగ ॥
2. ధరమరియాతనయునకు - వరసుగుణోదారునకు
నరకలుషజాలమును - తెరలఁగఁజేయు ప్రభుకు ॥ మంగ ॥
3. ఆశ్రితజనపాలునకు - ఇశ్రాయేల్ రాజునకు
విశ్రుతగుణాఢ్యునకు - సర్వేశ్వరునితనయునకు ॥ మంగ ॥

సంపూర్ణము.

Sree Savitri Press, Jagannaikpur, Cocanada.

ఈగ్రంథము వలయువారు గ్రంథకర్తగారైన

సి. దానియేలుగారివద్ద దొరకును.

మహారాజశ్రీ టి. సాలమన్ రాజుగారిచే వ్రాయబడి వెలకు సిద్ధముగానున్న గ్రంథములు.

1.	స్వభావదృగ్విషయశాస్త్రము (Approved)	0-12-0
2.	వృక్షశాస్త్రప్రథమబోధిని ,,	0-12-0
3.	జంతుశాస్త్రము ,,	0-12-0
4.	మానవశారీరశాస్త్రము అండ్ పాఠశాలారోగ్యబోధిని (Revised Approved)	1-0-0
5.	ట్రెయినింగుభూగోళము (2-వ భాగము) (Approved)	0-5-0
6.	సివిక్సుపరీక్షాప్రశ్నోత్తరములు	0-4-0
7.	ఆకస్మికాపాయములకు ప్రస్తుత ప్రారంభచికిత్సలు (Approved)	0-4-0
8.	ప్రథమప్రకృతిశాస్త్రము (షష్టఫారము బాలురకు) (Approved)	0-5-0
9.	కాలక్షేపము (ఎస్తేరుచరిత్ర)	0-4-0
10.	ప్రథమ ప్రకృతివిద్య (Approved)	0-10-0
11.	క్రిస్టమస్ గీతికాహారము	0-1-0
12.	క్రిస్టమస్ డైలాగ్సు	0-2-0

☞ ఈ పైగ్రంథములు వలయువారు:—

టి. ఇశ్రాయేల్ రాజుగారు,

జగన్నాధపురము, కాకినాడ.

(గోదావరిజిల్లా.)

15039